**01 T & 02 T**

## S.S.C. EXAMINATIONS - FIRST LANGUAGE (Telugu)

# BLUE PRINT FOR MODEL PAPER - 2025-26

**Subject :** TELUGU (First Language) **Max. Marks :** 100 **Time :** 3 hrs. 15 min

### I. విద్యా ప్రమాణాలు – భారత్వ పట్టిక

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | అవగాహన – ప్రతిస్పందన | 24 | 24% |
| 2. | వ్యక్తీకరణ – సృజనాత్మకత | 44 | 44% |
| 3. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |

### II. పాఠ్య భారత్వ పట్టిక / విషయరూప భారత్వ పట్టిక

| క్ర.సం. | పాఠ్యాంశాలు / విషయం | మార్కులు | శాతము |
|---|---|---|---|
| 1. | పద్యభాగం | 20 | 20% |
| 2. | గద్యభాగం | 20 | 20% |
| 3. | ఉపవాచకం | 20 | 20% |
| 4. | పద్య, గద్య పాఠ్యాంశాల నుండి సృజనాత్మక ప్రశ్న | 08 | 8% |
| 5. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |

### III. ప్రశ్నానురూప భారత్వ పట్టిక

| క్ర.సం. | ప్రశ్నరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 07 | 08 | 56 | 56% |
| 2. | లఘు ప్రశ్నలు | 03 | 04 | 12 | 12% |
| 3. | అతిలఘు ప్రశ్నలు | 09 | 02 | 18 | 18% |
| 4. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 14 | 01 | 14 | 14% |
| | **మొత్తం** | **33** | | **100** | **100%** |

## IV. 10వ తరగతి - ప్రథమభాష - తెలుగు బ్లూప్రింట్ (పరీక్ష పథకం) 2025-26

| క్ర.సం. | పాఠ్యాంశాలు | అవగాహన-ప్రతిస్పందన 24 మార్కులు | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత 44 మార్కులు | | | భాషాంశాలు 32 మార్కులు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | లఘు | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య |
| 1. | పద్యభాగం | $(8)^{1}$ | – | – | $(8)^{1}$ | $(4)^{1}$ | – | – | – | – | $(8)^{2}$ | $(4)^{1}$ | – | – |
| 2. | గద్యభాగం | $(8)^{1}$ | – | – | $(8)^{1}$ | $(4)^{1}$ | – | – | – | – | $(8)^{2}$ | $(4)^{1}$ | – | – |
| 3. | ఉపవాచకం | $(8)^{1}$ | – | – | $(8)^{1}$ | $(4)^{1}$ | – | – | – | – | $(8)^{2}$ | $(4)^{1}$ | – | – |
| 4. | పద్యం/గద్యం నుండి సృజనాత్మక ప్రశ్న | – | – | – | $(8)^{1}$ | – | – | – | – | – | $(8)^{1}$ | – | – | – |
| 5. | భాషాంశాలు | | | | | | | | $(2)^{9}$ | $(1)^{14}$ | | | $(2)^{9}$ | $(1)^{14}$ |
| | **మొత్తం** | **24** | | | **32** | **12** | | | **18** | **14** | **56** | **12** | **18** | **14** |
| | | | | | **= 44** | | | | **= 32** | | | | | |

★ బ్రాకెట్ లోపలి అంకె మార్కులను, బయటి సంఖ్య ప్రశ్నలను సూచిస్తుంది.

## V. ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు ప్రథమభాష

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్ర.సం. | ప్రశ్నల రూపం | మార్కులు | | ప్రశ్నల స్వభావం |
|---|---|---|---|---|---|---|
| **I.** | **అవగాహన - ప్రతిస్పందన** | 1. | పరిచిత పద్యం-ప్రశ్నలు (అంతర్గత ఎంపిక ఉంది) | 8 మా॥ | వ్యాసరూపం | పద్య పాఠాలలోని చిన్న పద్యాలు. ఉదా: ఆటవెలది, తేటగీతి, కందం. “సీస పద్యాల కింద ఉన్న పద్యాలు ఇవ్వరు. జవాబు పూర్తి వాక్యరూపంలో రాయాలి. |
| | | 2. | పరిచిత గద్యం | 8 మా॥ | వ్యాసరూపం | గద్యపాఠ్యాంశాలలోని ముఖ్యమైనవి. ఆరేడు పంక్తుల నిడివి మించనివి. జవాబు పూర్తి వాక్యరూపంలో రాయాలి. |
| | | 3. | ఉపవాచకం- సంఘటన క్రమం | 8 మా॥ | వ్యాసరూపం | ఇచ్చిన సంఘటనలు ఏ కాండమునకో చెందినవో గుర్తించి ఆ కాండముల పేర్లు పూర్తి వాక్య రూపంలో రాయాలి. ఒకే కాండము నుండి రెండు సంఘటనలు ఇవ్వరాదు. |

**గమనిక :** గద్య పద్య పాఠాల ప్రాధాన్యతను సమానం చేయాలనే లక్ష్యంతో అపరిచిత గద్యాన్ని తొలగించి ఆ మార్కులను “వ్యక్తీకరణ – సృజనాత్మకత”లో గద్యభాగం నుండి ఇచ్చిన వ్యాసరూప ప్రశ్నకు కేటాయించడమైనది.

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్ర.సం | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| II. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 4. | కవిపరిచయం | 4 మా॥ | లఘురూపం | పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి.<br>★ శతక మాధుర్యం నుండి ఇవ్వరాదు. |
| | | 5. | నేపథ్యం / ప్రక్రియ | 4 మా॥ | లఘురూపం | గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి. |
| | | 6. | పాత్ర స్వభావం | 4 మా॥ | లఘురూపం | ఉపవాచకం నుండి మాత్రమే ఇవ్వాలి. |
| | | 7. | విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది) | 8 మా॥ | వ్యాసరూపం | పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి. |
| | | 8. | విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది.) | 8 మా॥ | వ్యాసరూపం | గద్య భాగం నుండి మాత్రమే ఇవ్వాలి. |
| | | 9. | విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది.) | 8 మా॥ | వ్యాసరూపం | ఉపవాచకంలోని ఏ కాండము నుండి అయినా ఇవ్వవచ్చును. ఒకే కాండము నుండి రెండు ప్రశ్నలు ఇవ్వరాదు. |
| | | 10. | సృజనాత్మక ప్రశ్న (అంతర్గత ఎంపిక ఉంది. | 8 మా॥ | వ్యాసరూపం | పద్యభాగం నుండి ఒకటి ఇవ్వాలి. గద్యభాగం నుండి ఒకటి ఇవ్వాలి. రెండు ప్రశ్నలూ ఒకే భాగం నుండి ఇవ్వరాదు. లేఖ, సంభాషణ, ప్రకటన, ఇంటర్వ్యూ, అభినందన పత్రం, కరపత్రం, వర్ణన, నినాదాలు మొ॥వి. |
| III. | భాషాంశాలు | 11. | అలంకారం గుర్తించడం. పేరు, లక్షణం రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠ్యాంశాలలోని వ్యాకరణాంశాల యందు పేర్కొన్న ముఖ్యమైన అలంకారం నుండి ఇవ్వాలి. అలంకారం ఏదో గుర్తించి పేరు, లక్షణం రాయలి. |
| | | 12. | పద్య పాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి పద్యం పేరు రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్దూలం పద్యపాదాలను ఇవ్వాలి. పాఠ్యపుస్తకంలోనిచుక్క గుర్తుగల పద్యాల నుండి ఇవ్వాలి. |
| | | 13 (అ) | అర్థం రాయడం. | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 13 (ఆ) | అర్థం గుర్తించడం. | 1 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 14 (అ) | పర్యాయపదాలు రాయడం. | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 14 (ఆ) | పర్యాయపదాలు గుర్తించడం. | 1 మా॥ | | |

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్ర.సం | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| | | 15 (అ) | వికృతి పదానికి ప్రకృతి రాయడం | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 15 (ఆ) | వికృతి గుర్తించడం. | 1 మా॥ | | |
| | | 16 (అ) | నానార్థాలు రాయడం. | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 16 (ఆ) | నానార్థాలు గుర్తించడం. | 1 మా॥ | అతిలఘు రూపం | |
| | | 17 (అ) | వ్యుత్పత్త్యర్థం రాయడం. | 1 మా॥ } 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 17 (ఆ) | వ్యుత్పత్త్యర్థం గుర్తించడం. | 1 మా॥ | అతిలఘు రూపం | |
| | | 18 | వాక్యంలోని జాతీయాన్ని గుర్తించడం, విడిగా రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠ్యాంశం లోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 19 | ఇచ్చిన జాతీయానికి అర్థం/సందర్భం రాయడం. | 2 మా॥ | అతిలఘు ప్రశ్న | ఉపవాచకంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 20 | వాక్యంలో ఇచ్చిన సంధి పదాన్ని విడదీసి రాయడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 21 | ఇచ్చిన సంధి పదాలను కలిపి రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 22 | ఇచ్చిన సంధి పదం ఏ సంధికి చెందినదో గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 23 | సమాస పదానికి విగ్రహ వాక్యం రాయడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |

| క్ర.సం. | విద్యా ప్రమాణాలు | ప్ర.సం | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| | | 24 | ఇచ్చిన సమాసపదం ఏ సమాసానికి చెందినదో గుర్తించడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 25 | సరైన ఆధునిక వచనరూపాన్ని గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పద్య గద్యాలలోని ప్రాచీన గ్రాంథిక భాషా వచనాలను, పద్యపాదాలను ఇవ్వవచ్చును. వాటికి సరియైన ఆధునిక వచన రూపాన్ని ఇవ్వాలి. |
| | | 26 | వ్యతిరేకార్థక వాక్యం రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 27 | ఇచ్చిన క్రియాపదాలలో అడిగిన దానిని గుర్తించడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | సంశ్లిష్ట వాక్యమునకు చెందిన క్రియాపదాలను ఇవ్వాలి (శత్రర్థకం, క్త్వార్థకం, చేదర్థకం, అప్యర్థకం) ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. |
| | | 28 | సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | సరియైన సామాన్య వాక్యాలను ఇవ్వాలి. ఏ పాఠం నుండి అయినా, ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 29 | కర్తరి వాక్యానికి సరియైన కర్మణి వాక్యాన్ని గుర్తించడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | సరియైన కర్తరి వాక్యాన్ని ఇవ్వాలి. ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 30 | ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా మార్చి రాయడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 31 | ఇచ్చిన వాక్యం ఏ రకమైన సామాన్య వాక్యమో రాయడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 32 | ఇచ్చిన వాక్యం ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 33 | ఇచ్చిన వాక్యం ఏ రకమైన సామాన్య వాక్యమో రాయడం | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |

★ ★ ★

**01 T & 02 T**

# TELUGU (FIRST LANGUAGE)

## తెలుగు (ప్రథమభాష)

## మాదిరి ప్రశ్నపత్రము-1 : 2025-26

**(Model Question Paper-2025-26)**

**సమయం : 3 గం. 15 ని॥** **గరిష్ఠ మార్కులు : 100**

విద్యార్థులకు సూచనలు :

*1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.*

*2. ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి 3 గం॥లు సమయం ఉంటుంది.*

*3. ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.*

*4. సమాధానాలు గుండ్రంగా, స్పష్టంగా రాయాలి.*

### విభాగము-I

**అవగాహన - ప్రతిస్పందన** **(24 మార్కులు)**

**1. ఈ కింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.** **8 మా.**

భావమెట్టులుండె బలుకట్టిదై యుండు
పలుకు లెట్టివైనఁ బనులు నట్లు
పనుల ననుసరించి ఫలములు చేకూరు
పాపభయ విభంగ భావలింగ !

**ప్రశ్నలు :**

అ) మాటలకు మూలమైనది ఏది ?

ఆ) పనులు దేనిననుసరించి ఉంటాయి ?

ఇ) ఫలితాలకు ఆధారమైనవి ఏవి ?

ఈ) పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**(లేదా)**

హితులు హితాహితులు సదా
హితులునునై రాజునెడల నిటు త్రివిధమునన్
క్షితి ననుచరు లుందురు సం
తతమున్ మఱి వారిఁ దెల్పెదన్ విను మనఘా !

**ప్రశ్నలు :**

ఉ) ఈ పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

ఊ) రాజు వద్ద ఉండే మూడు రకాల అనుచరులెవరు ?

ఋ) ఎప్పుడూ కీడు తలపెట్టే అనుచరులెవరు ?

ౠ) పద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.** **8 మా.**

ఒకరోజు ఎల్లమ్మ రాకపోతే ఏదో వెలితనిపించేది. అలాంటిది పది రోజులు కనిపించక పోయేసరికి ఏవేవో ఆలోచనలు మనసులో మెదిలాయి. ఏ పనీ చెయ్యాలని అనిపించలేదు. ఎల్లమ్మని గురించే ఆలోచిస్తూ కూర్చున్నాను. అంతలో ఎవరో తలుపు తట్టిన తట్టిన శబ్దం వినిపించింది. వెళ్ళి తలుపు తీశాను. ఎదురుగా ఎల్లమ్మే ఉంది. ఎప్పటిలా కనిపించడం లేదు. ఏడ్చి ఏడ్చి కళ్లు ఉబ్బినట్లున్నాయి. జుట్టంతా చిందరవందరగా ఉంది. ఎప్పుడు తినిందో ! ఏమో ! నిలబడ్డానికి కూడా ఓపిక లేనట్లుంది.

**ప్రశ్నలు :**

అ) పదిరోజులుగా కనిపించకుండా పోయినది ఎవరు ?

ఆ) రచయిత్రి పరిస్థితి ఎలా తయారయ్యింది ?

ఇ) ఎల్లమ్మ రూపం ఎలా ఉంది ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**3. రామాయణం నుండి ఇచ్చిన కింది వాక్యాలు ఏయే కాండములకు చెందినవో వాక్యరూపంలో రాయండి.** **8 మా.**

అ) సీతాదేవిని చూడగానే హనుమంతుని కన్నుల నుండి ఆనందాశ్రువులు జారాయి.

ఆ) దండకారణ్యంలోని మునుల ఆశ్రమాలను సందర్శిస్తూ పోతున్నారు సీతారామలక్ష్మణులు.

ఇ) దశరథుడు పుత్రకామేష్టి చేసినప్పుడు యజ్ఞకుండం నుంచి గొప్ప తేజస్సుతో కూడిన ఒక దివ్య పురుషుడు ఆవిర్భవించాడు.

ఈ) ఋష్యమూక పర్వతం నుంచి రామలక్ష్మణులను చూశాడు సుగ్రీవుడు.

## విభాగము-II

**వ్యక్తీకరణ - సృజనాత్మకత** **(44 మార్కులు)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **3 × 4 = 12 మా.**

4. 'ప్రకృతి సందేశం' పాఠ్యభాగ కవి వై.సి.వి. రెడ్డి గారి జీవిత విశేషాలను తెలియజేయండి.

5. 'వ్యాసం' ప్రక్రియను వివరించండి.

6. 'లక్ష్మణుడు' పాత్ర స్వభావాన్ని రాయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **4 × 8 = 32 మా.**

7. "ప్రత్యక్ష దైవాలు" పాఠం సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

**(లేదా)**

యుద్ధాలను నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి మనమేం చేయాలి ?

8. "చేజారిన బాల్యం" పాఠం ఆధారంగా శీలా వీర్రాజు గారు బాల్యాన్ని గుర్తుచేసుకున్న విధానాన్ని సంక్షిప్తంగా రాయండి.

**(లేదా)**

ఆధునిక విద్య వలన కలిగే ప్రయోజనాలను విపులీకరించండి.

9. రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి రాయండి.

**(లేదా)**

శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది ?

10. మీకు నచ్చిన స్వాతంత్ర్య సమర యోధుడిని ప్రశంసిస్తూ అభినందన పత్రం రాయండి.

**(లేదా)**

'జీవని' పాఠం ఆధారంగా లలిత, విశ్వనాథం మధ్య జరిగిన చర్చను సంభాషణ రూపంలో రాయండి.

## విభాగము-III

**భాషాంశాలు** **(32 మార్కులు)**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **9 × 2 = 18 మా.**

11. మన వేటికి నూతనమా !

తన మానినిఁ బ్రేమ ? తనకు దక్కితిననుమా

ననుమానక దయ దనరం

దనరంతులు మాని నరసధవు రమ్మనవే.

**పై పద్యంలో గల అలంకారాన్ని గుర్తించి, పేరు, లక్షణం రాయండి.** **2 మా.**

12. అనుపమ మెట్టివారలకు నందదు ధర్మపథంబు ధాత్రిలో

**(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి పద్యం పేరు రాయండి.)** **2 మా.**

13. అ) మనము ఎవ్వరినీ <u>అపహాస్యం</u> చేయకూడదు.

**గీత గీసిన పదానికి సరైన అర్థం రాయండి.** 1 మా.

ఆ) వాగ్గేయకారులలో అన్నమయ్య <u>ఘనత</u> ఎనలేనిది.

**గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.** 1 మా.

} **2 మా.**

అ) బుధుడు    ఆ) గొప్పదనం    ఇ) ఘటం    ఈ) శౌర్యం

14. అ) తోటలో పుష్పాలు వికసించాయి.

**గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి.** 1 మా.

ఆ) కష్ట జీవులు మేను వంచి పనిచేస్తారు. 2 మా.

**గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి.** 1 మా.

అ) శరీరం, దేహం ఆ) నర్తనం, లాస్యం

ఇ) నేత్రం, నయనం ఆ) కాంక్ష, వాంఛ

15. అ) బత్తి కలిగిన వారే భగవంతుని కరుణకు పాత్రులౌతారు.

**గీత గీసిన పదానికి సరైన ప్రకృతి పదం రాయండి.** 1 మా.

ఆ) లతకు నాట్యం అంటే ఇష్టం. 2 మా.

**గీత గీసిన పదానికి సరైన వికృతి పదం గుర్తించండి.** 1 మా.

అ) బోనం ఆ) నిత్తెము ఇ) నట్టువ ఈ) పానం

16. అ) మంచి గుణం కలవారికి మంచే జరుగుతుంది.

**గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి.** 1 మా.

ఆ) సంసారంలో సాధక బాధకాలు సహజం. 2 మా.

**గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించండి.** 1 మా.

అ) కాపురం, కుటుంబం ఆ) సంతానం, బిడ్డ

ఇ) వెల, భూమి ఈ) జీవనం, బతుకు

17. అ) భాస్కరుడు లోకానికి వెలుగునిస్తాడు.

**గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.** 1 మా.

ఆ) సమరం వలన అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. 2 మా.

**గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి.** 1 మా.

అ) భూమిని పాలించువాడు (రాజు) ఆ) మరణంతో కూడినది (యుద్ధం)

ఇ) మరణం లేనివాడు (వేల్పు) ఈ) ద్రవమై ఉండునది (నీరు)

18. ప్రతిభావంతులు తమ మేథస్సుకు సానపెట్టి విజయాలను సులభంగా సాధిస్తారు.

**వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి.** 2 మా.

19. సుగ్రీవాజ్ఞ – **ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.** 2 మా.

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** 14 × 1 = 14 మా.

20. మా ఊరికి నట్టనడుమ రామాలయం ఉంది.

**గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.** 1 మా.

21. మహా + ఆత్ముడు **(సంధి పదాలను కలిపి రాయండి).** 1 మా.

22. కృష్ణకు మీఁగడ అంటే ఇష్టం.

**గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి.** 1 మా.

అ) ప్రాతాది సంధి ఆ) గుణ సంధి ఇ) ఇత్వ సంధి ఈ) సవర్ణదీర్ఘ సంధి

23. సజ్జనులు ఎప్పుడూ కూడా పరుల సొమ్ము కై ప్రాకులాడరు.

**గీత గీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి.** 1 మా.

24. కొంతమందికి గులాబీపువ్వు లంటే ఎంతో ప్రీతి.

**గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.** 1 మా.

అ) షష్ఠీ తత్పురుష సమాసం ఆ) సంభావనా పూర్వపద కర్మధారయం

ఇ) విశేషణ పూర్వపద కర్మధాయం ఈ) సప్తమీ తత్పురుష సమాసం

25. ధర్మవ్యాధుండు కౌశికునితో యిట్లనియె.

**ఈ వాక్యానికి సరైన ఆధునిక వచనాన్ని గుర్తించండి.** 1 మా.

అ) కౌశికునితో ధర్మవ్యాధుండు ఇట్లా అన్నాడు.

ఆ) ధర్మవ్యాధుండు ఇలా అన్నాడు కౌశికునితో.

ఇ) ఇట్లా అన్నాడు కౌశికునితో ధర్మవ్యాధుండు.

ఈ) ధర్మవ్యాధుడు కౌశికునితో ఇలా అన్నాడు.

26. ఆ కప్పు ఖాళీగా ఉంది.

**ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.** **1 మా.**

27. **కింది వాటిలో శత్రర్థక క్రియా పదాన్ని గుర్తించండి.**

అ) వెళ్ళి ఆ) వెళుతూ ఇ) వెళ్ళినా ఈ) వెళ్తే

28. విశ్వనాథం జీవని ఇంటికి వచ్చాడు. విశ్వనాథం జీవనికి సహాయం చేశాడు. **1 మా.**

**(ఈ సామాన్య వాక్యాలను సంశ్లిష్టవాక్యంగా మార్చి రాయండి.)**

29. ఎల్లమ్మ పండ్లను అమ్మింది. **1 మా.**

**సరియైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి.**

అ) పండ్లను ఎల్లమ్మ అమ్మింది.

ఆ) పండ్లు అమ్మింది ఎల్లమ్మ.

ఇ) ఎల్లమ్మ చేత పండ్లు అమ్మబడ్డాయి.

ఈ) అమ్మబడ్డాయి ఎల్లమ్మ పండ్లు.

30. "వ్యక్తికి బహువచనం శక్తి" అని అన్నాడు శ్రీశ్రీ

**ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా మార్చి రాయండి.** **1 మా.**

31. నేను వేదిక మీద ఎలా ప్రవర్తించాను ?

**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.** **1 మా.**

32. వాన వస్తుందో, రాదో.

**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.** **1 మా.**

అ) సందేహార్థక వాక్యం ఆ) సామర్థ్యార్థక వాక్యం

ఇ) అనుమత్యర్థక వాక్యం ఈ) హేత్వర్థక వాక్యం

33. ఎల్లమ్మ ఆ పని చేయగలదు.

**ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.** **1 మా.**

★ ★ ★